ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.06.11.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బీహార్‌లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు 60 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది.
2. విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించడం, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై కొత్త కోర్సులను ప్రవేశపెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు.
3. దేశాన్ని సుస్థిర విమాన ఇంధనం ఉత్పత్తిలో ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టడానికి కేంద్రం కృషి చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు అన్నారు.
4. క్వీన్స్‌ల్యాండ్‌లోని కరారా ఓవల్‌లో జరిగిన నాల్గవ అంతర్జాతీయ T20 క్రికెట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది.

--------------------

## BIHAR ELECTIONS

బీహార్‌లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు 60 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. ఈ దశలో బిజెపి అభ్యర్థులు, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా, రాష్ట్ర మంత్రివర్గంలోని 16 మంది మంత్రులతో సహా ప్రముఖ నాయకుల రాజకీయ భవితవ్యం నిర్ణయమవుతుంది. ఆర్జేడీ నాయకుడు, మహాఘటబంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ

ప్రసాద్ యాదవ్ కూడా పోటీలో ఉన్నారు.తొలి దశలో స్వేచ్ఛగా, సజావుగా, శాంతియుతంగా పోలింగ్ జరిగేలా విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు.

**NSD**

------------------------

**PM-VARANASI VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం నాడు వారణాసిలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా నాలుగు కొత్త వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ప్రారంభిస్తారు. ఈ కొత్త రైళ్లు బనారస్-ఖజురహో, లక్నో-సహరన్‌పూర్, ఫిరోజ్‌పూర్-ఢిల్లీ, ఎర్నాకులం-బెంగళూరు మార్గాల్లో నడుస్తాయి. కాగా దక్షిణ భారతదేశంలో, ఎర్నాకులం-బెంగళూరు మధ్య ప్రయాణ సమయాన్ని వందే భారత్ ఎక్స్ ప్రెస్ 2 గంటలకు పైగా తగ్గిస్తుంది. ఈ ప్రయాణం 8 గంటల 40 నిమిషాల్లో పూర్తి పూర్తవుతుంది.

**NSD**

------------------------

**VP- PONDICHERRY UNI**

పాండిచ్చేరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. ప్రకాష్ బాబు ఈరోజు పార్లమెంట్ హౌస్‌లో ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు. విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించడం, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలపై అధునాతన కోర్సులను ప్రవేశపెట్టడం, ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు రిజర్వేషన్ సీట్లు సరిగ్గా భర్తీ చేయవలసిన అవసరాన్ని ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**NSD**

------------------------

**MANDAVIYA-DOHA**

ఈరోజు దోహాలో జరిగిన 2వ ప్రపంచ సామాజిక అభివృద్ధి సదస్సు సందర్భంగా కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా, రొమేనియన్ మంత్రి పెట్రే-ఫ్లోరిన్ మనోల్, రష్యా మంత్రి ఆంటన్ కొట్యాకోవ్‌లతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. ఖతార్ సామాజిక అభివృద్ధి, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి బుతైనా బింట్ అలీ అల్ జబర్ అల్ నుయిమిని కూడా ఆయన కలుసుకున్నారు. అట్టడుగు స్థాయి వరకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు డిజిటల్ ఆవిష్కరణలో ఉత్తమ పద్ధతులను పంచుకోవడంపై ఈ చర్చల్లో దృష్టి సారించామని డాక్టర్ మాండవియా సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు.

**NSD**

------------------------

**MUMBAI- SITHARAMAN**

తమ పట్ల ప్రతిస్పందించే ప్రభుత్వాలకు పౌరులు ప్రతిస్పందించడానికి కొత్త తరం జీఎస్టీ సంస్కరణలు ఉపయోగపడుతాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఈ రోజు ముంబైలో జరిగిన 12వ ఎస్బిఐ బ్యాంకింగ్ & ఎకనామిక్స్ కాన్క్లేవ్‌లో ఆర్థిక మంత్రి ప్రసంగిస్తూ, ప్రతి రంగం మొదటి రోజు నుండే సానుకూల స్పందనను నమోదు చేసిందని సీతారామన్ అన్నారు.`బ్యాంకులు అట్టడుగు స్థాయిలో పౌరులను చేరుకోవడం ద్వారా ఆర్థిక రంగాన్ని ప్రజాస్వామ్యబద్దం చేయడంలో జీఎస్టీ సంస్కరణలు సహాయపడ్డాయని సీతారామన్ అన్నారు.

**NSD**

------------------------

**Ram Mohan Naidu**

దేశాన్ని సుస్థిర విమాన ఇంధనం (SAF) ఉత్పత్తిలో ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టడానికి కేంద్రం బలమైన విధానంపై కృషి చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఇండియా-SAF సదస్సులో రామ్మోహన్ నాయడు

ప్రసంగిస్తూ.. ఫీడ్‌స్టాక్ లభ్యత, ఉత్పత్తి సౌకర్యాల కారణంగా మన దేశం ఇతర దేశాల కంటే ముందంజలో ఉందని అన్నారు.

**BYTE Ram Mohan Naidu**

**NSD**

**------------------------**

**GOYAL-NEW ZEALAND**

భారత్ న్యూజిలాండ్ తమ సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధమవుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. న్యూజిలాండ్‌లోని రోటోరువాలో కొనసాగుతున్న భారత్-న్యూజిలాండ్ FTA చర్చలను న్యూజిలాండ్ మంత్రి టాడ్ మెక్‌క్లే రియుతో కలిసి గోయల్ ఇరుపక్షాల ప్రధాన సంధానకర్తలతో సమీక్షించారు. గోయల్ భారత్-న్యూజిలాండ్ CEOల రౌండ్‌టేబుల్ సమావేశంలో మెక్‌క్లేతో పాటు ప్రసంగించారు. రౌండ్‌టేబుల్‌లో ఉన్న చాలా మంది వ్యాపారవేత్తలు భారతీయ సంతతికి చెందినవారు కావడం పట్ల గోయల్ సంతోషం వ్యక్తం చేశారు. ఇరు దేశాల భాగస్వామ్య ప్రస్థానంలో భారత పరిశ్రమలతో కలిసి సన్నిహితంగా పాల్గొనాలని గోయల్ న్యూజిలాండ్ కంపెనీలకు కూడా పిలుపునిచ్చారు.

**NSD**

**------------------------**

**CHOUHAN-SAMBHAJINAGAR**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రేపు మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లా పర్యటిస్తారు. వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి పథకాల అమలును మంత్రి సమీక్షించి, స్థానిక రైతులతో సంభాషిస్తారని, వరద ప్రభావిత ప్రాంతాల పరిస్థితిని అంచనా వేస్తారని వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. శివరాజ్ సింగ్ ఘుర్కుల్ హౌసింగ్ ప్రాజెక్ట్ ను సందర్శించి ప్రజలతో ముచ్చటిస్తారు.

**NSD**

------------------------

## PM-CONFERENCE-LEGAL AID

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం న్యూఢిల్లీలో న్యాయ సహాయ పంపిణీ విధానాలను బలోపేతం చేయడంపై జాతీయ సదస్సును ప్రారంభిస్తారు. జాతీయ న్యాయ సేవల అథారిటీ రూపొందించిన కమ్యూనిటీ మధ్యవర్తిత్వ శిక్షణ మాడ్యూల్‌ను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు, అనంతరం అక్కడ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్, ప్యానెల్ లాయర్లు, పారా-లీగల్ వాలంటీర్లు, శాశ్వత లోక్ అదాలత్‌లు, న్యాయ సేవల సంస్థల ఆర్థిక నిర్వహణ వంటి న్యాయ సేవల కీలక అంశాలపై చర్చించనున్నారు.

**NSD**

------------------------

## NADDA-SRI LANKA

కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈరోజు న్యూఢిల్లీలో శ్రీలంక ప్రతిపక్ష నాయకుడు సజిత్ ప్రేమదాసను కలుసుకున్నారు. ఈ సమావేశంలో, భారతీయ జనతా పార్టీ అట్టడుగు స్థాయిలో ఎలా పనిచేస్తుందో వివరించారు. రాజకీయ పార్టీలు పౌరులకు ఎలా మెరుగైన సేవ చేయగలవో అనే అంశంపై వారు అర్థవంతమైన అభిప్రాయాలు పంచుకున్నారు.

**NSD**

------------------------

## IMD-WEATHER

తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.  కర్ణాటక, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో కూడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ

పేర్కొంది. ఈ ప్రాంతాల్లో ఆదివారం వరకు వాతావరణ పరిస్థితులు ఇలాగే ఉండే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

------------------------

**REV. PREZ-TEAM INDIA**

ఈరోజు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో తనను కలుసుకున్న ఐసిసి మహిళా క్రికెట్ ప్రపంచ కప్ 2025 విజేత మహిళా క్రికెట్ జట్టు సభ్యులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. మన దేశ జట్టు చరిత్ర సృష్టించారని, యువ తరానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఏడుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియా జట్టును ఓడించి మన జట్టు భారతీయులందరి నమ్మకాన్ని బలోపేతం చేసిందని రాష్ట్రపతి అభినందించారు.

**NSD**

------------------------

**RESULT- MEN'S CRICKET**

ఈ సాయంత్రం క్వీన్స్‌ల్యాండ్‌లోని కరారా ఓవల్‌లో జరిగిన నాల్గవ అంతర్జాతీయ T20 క్రికెట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. 168 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకే ఆలౌట్ అయింది. మొదట బ్యాటింగ్ చేసిన, భారత్, ఆస్ట్రేలియాకు 168 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. శుభ్‌మాన్ గిల్ 46 పరుగులు చేశారు. ఆల్ రౌండ్ ప్రదర్శనకు అక్షర్ పటేల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు. ఐదు మ్యాచ్ ల సిరీస్‌లో భారత్ 2-1 ఆధిక్యంలో ఉంది.

**NSD**

------------------------

**PARAS** **EP-1**
**6.11.2025**

**CHOUHAN-SAMBHAJINAGAR**

Union Minister for Agriculture and Farmers’ Welfare Shivraj Singh Chouhan will be on a one-day visit to Chhatrapati Sambhajinagar district and adjoining rural areas of Maharashtra tomorrow. Ministry of Agriculture and Farmers Welfare said that the Minister will review the implementation of agricultural and rural development schemes, interact with local farmers, and assess the condition of flood-affected regions.

During his visit, he will participate in an open dialogue with farmers and rural residents to review the effective implementation of welfare schemes and address their concerns. The Minister will visit Aranpur village to inspect a flood-damaged road bridge and review the condition of the surrounding infrastructure. He will also visit the Gharkul Housing Project to interact with beneficiary families and local villagers. Mr Chouhan will also review the damage caused to the Khangaon-Tapovan road bridge and nearby borewells.

**<><>RISHU/AMAN/1711 HRS**

**PARAS** **EP-I**
**06-11-2025**

**PM-CONFERENCE-LEGAL AID**

Prime Minister Narendra Modi will inaugurate the National Conference on Strengthening Legal Aid Delivery Mechanisms on Saturday in New Delhi. According to a statement, the Prime Minister will launch the Community Mediation Training Module prepared by the National Legal Services Authority and also address the gathering there.

The two-day conference will deliberate on key aspects of the legal services framework such as the Legal Aid Defense Counsel System, panel lawyers, para-legal volunteers, permanent Lok Adalats and the financial management of legal services institutions.

**<><>RISHU/PRIYA/1633 HRS**

**PARAS:HC** **EP-I**
**06.11.2025**

**MUMBAI- SITHARAMAN (DETAILS FOR WEBSITE)**

Union Minister of Finance and Corporate Affairs, Nirmala Sitharaman has said that the new generation GST reforms have showcased the readiness of citizens to respond to governments who are responsive toward them. Addressing the 12th SBI Banking & Economics Conclave in Mumbai this afternoon, Mrs. Sitharaman said, every sector recorded a positive response right from day one.

Talking about the conclave's theme: ''India's Quest for Self-Reliance in a Fragmented World Order', the finance minister said, AtmaNirbarta is not about isolation but its an idea of resilient interdependence and integration with global value chains. Mrs. Sitharaman said, India needs to achieve economic, social, technological, strategic and environmental self-reliance to build a Viksit Bharat through an AtmaNirbhar Bharat.

**C PRARTHNA,**

**NISHA MOHAN RANEY, MAIL, 1701 HRS**

**PARAS** **EP-II**
**6.11.2025**

**GOYAL-NEW ZEALAND**

Commerce and Industry Minister Piyush Goyal today said that India and New Zealand are gearing up to take their ties to the next level. Mr. Goyal reviewed the ongoing India-New Zealand FTA negotiations with with his counterpart Todd McClay and the chief negotiators from both sides in Rotorua, New Zealand. He said that both the teams are working towards a future-ready and balanced trade pact respecting sensitivities of the two nations, while deepening economic ties, opening new avenues for collaboration, and unlocking fresh opportunities for businesses and consumers on both sides.

Mr. Goyal also addressed the India-New Zealand CEOs Roundtable with Mr McClay. He spoke on India's rapidly evolving economic landscape and said that greater collaboration in areas such as technology, agriculture, education, clean energy and sustainability can unlock new avenues of

growth. He expressed happiness that many of the business leaders at the Roundtable were of Indian origin. Mr. Goyal also called New Zealand companies to engage closely with the Indian industry in this shared journey, of mutual benefit and long-term value for both sides.

The Minister also participated in the celebrations of 150 years of Vande Mataram in New Zealand. Addressing the vibrant Indian community, Mr. Goyal urged them to contribute further to India's Viksit Bharat journey through their expertise and experience. He said, their warmth, pride, and enduring connection to India are truly heartening.

**<><>RISHU/PALLAVI/1654 HRS**

**PARAS EP-I**
**06.11.2025**

**NADDA-SRI LANKA**

Union Minister Jagat Prakash Nadda today met Sri Lankan Leader of Opposition Sajith Premadasa in New Delhi. During the meeting, Mr Nadda explained Mr Premdasa how the Bharatiya Janata Party works at the grassroots level and the people-first policies that are helping to shape India’s development journey. They had a meaningful exchange on how political parties can serve citizens better. Mr Nadda also explained how the coordination between the party and government results in effective implementation of welfare schemes. He added that India and Sri Lanka have always supported each other as close neighbours and reaffirmed working for the growth and development of both nations.

**<><>RISHU/PALLAVI/1627 HRS**

**PARAS EP-II 06-11-2025**

**MANDAVIYA-DOHA**

Labour and Employment Minister Mansukh Mandaviya held bilateral meetings with his Romanian counterpart Petre-Florin Manole, and Russian counterpart Anton Kotyakov on the sidelines of the 2nd World Summit for Social Development at Doha today. He also met Qatar's Minister of Social Development and Family Buthaina Bint Ali Al Jabr Al Nuaimi. In a social media post, Dr Mandaviya said, the discussions focused on sharing best practices in digital innovation for efficient last-mile service delivery. He highlighted India’s e-Shram and NCS portals as robust platforms to

strengthen social protection systems and promote international youth mobility.

**<><>Suparna/1625 hrs**

**PARAS EP-I**
**06.11.2025**

**PM-VARANASI VISIT**

Prime Minister Narendra Modi will visit Varanasi and flag off four new Vande Bharat Express trains on Saturday. The new Vande Bharat Express trains will operate on the Banaras-Khajuraho, Lucknow-Saharanpur, Firozpur-Delhi, and Ernakulam-Bengaluru routes. These trains will reduce travel time, and enhance regional mobility, promote tourism, and support economic activity across the country.

The Banaras-Khajuraho Vande Bharat will establish direct connectivity on this route and save about 2 hours 40 minutes compared to the special trains currently in operation. It will connect some of India's most revered religious and cultural destinations, including Varanasi, Prayagraj, Chitrakoot, and Khajuraho. The Lucknow-Saharanpur Vande Bharat will cover the journey in approximately 7 hours 45 minutes, saving nearly 1 hour of travel time. It will greatly benefit passengers from Lucknow, Sitapur, Shahjahanpur, Bareilly, Moradabad, Bijnor, and Saharanpur, while also improving access to the holy city of Haridwar via Roorkee. The Firozpur-Delhi Vande Bharat will be the fastest train on this route, completing the journey in just 6 hours 40 minutes. The Firozpur-Delhi Vande Bharat Express will strengthen connectivity between the national capital and key cities in Punjab, including Firozpur, Bathinda, and Patiala.

In Southern India, the Ernakulam-Bengaluru Vande Bharat will reduce travel time by over 2 hours, completing the journey in 8 hours 40 minutes. It will connect major IT and commercial hubs, providing professionals, students, and tourists with a faster and more comfortable travel option.

**<><>RISHU/PALLAVI/1558 HRS**

**PARAS** **EP-I**
**06-11-2025**
**REV. PREZ-TEAM INDIA**

Members of the Indian Women Cricket team, winner of the ICC Women's Cricket World Cup 2025 called on President Droupadi Murmu at Rashtrapati Bhavan in New Delhi today. President Murmu congratulated the team and said that they have created history and have become role models for the younger generation. The President added that the team represents different regions, social backgrounds, circumstances and reflects India as a team. **She said that the team strengthened the belief of all Indians in their capability, by defeating the seven-time world champion and then-undefeated Australian team. The President said that winning the final match by a large margin against a strong team in a tough match is a memorable example of Team India's excellence.**

**<><>PRIYA/ADITYA/PALLAVI/1607 HRS**

**PARAS** **EP-II**
**06.11.2025**
**RESULT- MEN'S CRICKET**

In Cricket, India registered a dominant 48 run victory over Australia in the fourth T20 International at Carrara Oval in Queensland this evening. With this win, the Men in Blue have taken an 2-1 lead in the series. Chasing a target of 168 runs, Australia were bowled out for 119 in 18.2 overs. The hosts started reasonably well against the new ball, however, they were strangled in the middle overs, mainly by the spin duo of Axar Patel and Varun Chakaravarthy, before Washington Sundar chipped in with three wickets towards the end. For Australia, skipper and opener Mitchell Marsh top-scored with 30 off 24 balls.

Earlier, after being put in to bat first, India set a target of 168 runs for Australia. Shubman Gill, with 46 runs, was the top scorer for the visitors. Among the Australian bowlers, Nathan Ellis was the pick of the lot with three wickets, while Adam Zampa also claimed three, though he proved to be on the more expensive side.

Axar Patel was adjudged the Player of the Match for his all-round performance, scoring 21 runs off 11 balls with the bat and taking two

wickets with the ball. <><>

**SUDHIR/NET/1748 HRS**

**SB** **DP-I**
**06-11-2025**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall and thunderstorms at places over Tamil Nadu Puducherry and Karaikal today. Parts of Karnataka and Rayalaseema are also expected to experience thunderstorms and lightning during the day. Weather conditions in these regions are likely to prevail the same till Sunday.

Meanwhile, the air quality in the Delhi-NCR region has registered to be in the very poor category. According to the Central Pollution Control Board, an average Air Quality Index (AQI) of 306 was recorded at 1 PM today.

**PARAS** **EP-I**
**06.11.2025**
**VP- PONDICHERRY UNI**

Vice Chancellor of Pondicherry University, Prof. P. Prakash Babu called on Vice President CP Radhakrishnan at Parliament House today. Vice President Radhakrishnan underscored the need for ensuring proper student facilities, introducing advanced courses on emerging technologies in line with industry requirements, and ensuring that reservation seats for SC/ST students are properly filled. He also emphasized establishing effective grievance redressal mechanisms, raising awareness about the ill effects of drug use, and conducting counselling and motivation classes for students. In a social media post, the Vice President highlighted the need to improve the University's ranking, focus on holistic student development, ensure continuous monitoring of affiliated colleges, and promote research and innovation that have a positive impact on society. During the meeting, a presentation was made on the University's academic courses and activities, infrastructure facilities, student welfare measures, promotion of the research and innovation ecosystem, alumni engagement, campus

placements, and solar electricity generation at the campus.

**<><>Suparna/1805 hrs**

**Ram Mohan Naidu**

Union Civil Aviation Minister, Ram Mohan Naidu Kinjarapu today said, the Centre is working on a strong and robust policy to establish India as a global leader in Sustainable Aviation Fuel (SAF) production. Addressing the India-SAF Summit in New Delhi, Mr Naidu said, India carries an edge over its peers due to its feedstock availability and production facilities.

**BIHAR ELECTIONS**

Polling concluded peacefully for the first phase of assembly elections in Bihar. Voting was held in 121 constituencies spread across 18 districts. Over 60 per cent voter turnout was recorded till 5 PM.

This phase will decide the political fate of several prominent leaders including BJP candidates and Deputy Chief Ministers Samrat Choudhary and Vijay Kumar Sinha along with 16 Ministers of the Nitish Kumar cabinet. RJD leader and Mahagathbandhan's Chief Ministerial Candidate Tesajvi Prasad Yadav is also in the fray.

Elaborate security arrangements were made to ensure free, fair, and peaceful polling in the first phase.